# ఆంధ్ర ప్రదేశ్ రాజపత్రము

## ఆంధ్రప్రదేశ్ గెజిట్ అసాధారణ

## 2వ భాగానికి నియమావళి అనుబంధం

## అధికార యంత్రాంగంచే ప్రచురించబడింది

సంఖ్య.50 హైదరాబాద్, బుధవారము, 9, 2005.

## శాఖాధిపతులు మొదలైన వారిచే ప్రకటనలు

-----x-----

## ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము : హైదరాబాద్

2005, సమాచార హక్కు చట్టము, ఈ చట్టములోని 28వ విభాగం క్రింద నియమావళిని రూపొందించడం.

ఆర్.ఒ.సి. నెం.852/ఎస్.ఒ./2005: సమాచార హక్కు చట్టములోని 28(1) విభాగము మరియు ఆ సందర్భముగా వీలు కల్పించు అన్ని నిబంధనల క్రింద వొసగబడిన అధికారములను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి, 2005, సమాచార హక్కు చట్టములోని నిబంధనలను అమలు చేయుటకు ఈ క్రింది నియమావళిని రూపొందించారు.

**1. సంగ్రహ నామము, ప్రారంభము మరియు వర్తింపు:**

(i) ఈ నియమావళిని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం సమాచార హక్కు నియమావళి, 2005 అని పేర్కొనవలెను.[1]

(ii) అధికారిక రాజపత్రంలో ప్రచురించిన తేదీ నుండి అవి అమలులోనికి వచ్చును.

(iii) ఈ నియమావళి ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము మరియు ఉన్నత న్యాయస్థాన నియంత్రణ క్రింద ఉన్న అన్ని అధీన న్యాయస్థానములకు వర్తించును.

1) ఈ నియమాలు ఆంధ్రప్రదేశ్ రాజపత్రము నెం.50, తేది 09.11.2005 లో ప్రచురితమైనవి.

**2. నిర్వచనములు:** ఈ నియమావళిలో సందర్భము ఇతర విధముగా అవసరమైతే తప్ప:

(ఎ) 'చట్టము' అనగా 2005, సమాచార హక్కుచట్టము అని అర్థము.

(బి) 'రాష్ట్ర పౌర సమాచార అధికారి' అనగా ఈ చట్టములోని 5(1) విభాగం క్రింద ఉన్నత న్యాయస్థానంచే హోదా నిర్దేశించబడిన ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థాన రిజిస్ట్రార్ (జుడిషియల్) అని అర్థము.

(సి) ''రాష్ట్ర సహాయ పౌర సమాచార అధికారి'' అనగా ఈ చట్టము లోని 5(2) విభాగం క్రింద ఉన్నత న్యాయస్థానంచే హోదా నిర్దేశించబడునట్టి పరిపాలక అధికారి లేదా సందర్భానుసారం ప్రధాన గుమాస్తా వర్గీయ అధికారి అని అర్థము.

(డి) ''రిజిస్ట్రార్ (జుడిషియల్)'' అనగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థాన రిజిస్ట్రార్ (జుడిషియల్) అని అర్థము.

(ఇ) 'పరిపాలనా అధికారి' అనగా ప్రధాన జిల్లా న్యాయస్థానములు/ (ముఖ్య న్యాయమూర్తి, సిటి సివిల్ న్యాయస్థానము/ ముఖ్య న్యాయమూర్తి,) పట్టణ లఘు వ్యాజ్య న్యాయస్థానము / నగరపాలక ముఖ్య న్యాయస్థానము / ప్రత్యేక న్యాయస్థానములకు చెందిన పరిపాలన అధికారి అని అర్థము.

(యఫ్)'ముఖ్య గుమాస్తా వర్గీయ అధికారి, అనగా జిల్లా ప్రధాన న్యాయస్థానం కాకుండా ఒకటి కంటే ఎక్కువ న్యాయస్థానములను కలిగి ఉన్న ప్రాంతంలోని అత్యంత పెద్ద న్యాయాధికారి అధ్యక్షత వహించు న్యాయస్థానముల యొక్క ప్రధాన గుమాస్తా వర్గీయ అధికారులు మరియు ఒకే ప్రాంతములో ఉన్న ఒకే ఒక న్యాయస్థానము యొక్క ప్రధాన గుమాస్తా వర్గీయ అధికారి అని అర్థము.

(g) 'అధీన న్యాయస్థానములు' అనగా నగర సివిల్ న్యాయస్థానము, పట్టణ లఘు వ్యాజ్య న్యాయస్థానము, మహానగర సెషన్స్ న్యాయస్థానము, జిల్లా న్యాయస్థానములు, వాహన ప్రమాదాల దావాల న్యాయస్థానములు, సీనియర్ సివిల్ న్యాయాధికారి న్యాయస్థానములు, మొదటి తరగతి న్యాయాధికారి న్యాయస్థానములు మరియు జూనియర్ సివిల్ న్యాయాధికారి న్యాయస్థానములు మొదలైనవి చేరి ఉంటాయి.

3) సమాచారమును ఇచ్చుటకు అభ్యర్థన: సమాచారమును పొందుటకు చేయు ఏదేని అభ్యర్థన, రూ॥10/- (పది రూపాయలు మాత్రమే)[2] రుసుమును అతికించగల కోర్టు ఫీజు స్టాంపు, [గిరాకీ ప్రతి (డిమాండ్ డ్రాఫ్ట్) చెల్లింపు ఆదేశ పత్రము (పే ఆర్డరు) లేక కార్యాలయం ఆదేశ పత్రము (పోస్టల్ ఆర్డరు)][3] రూపంలో, మరియు సమాచారం అందించుటకు అభ్యర్థి యొక్క పూర్తి చిరునామా తో దాఖలు చేయవలెను.

4)[4] సమాచారమును అందించుటకు గల రుసుము:

(i) పత్రములు లేదా ముద్రిత సమాచారమును తనిఖీ చేయుట మినహా, సమాచారమును అందించుటకు చెల్లించదగు రుసుము, సమాచార పుట ఒక్కంటికి (పూర్తి పరిమాణం) రూ॥2/- (అక్షరాలా రెండు రూపాయలు మాత్రమే) గాను లేదా ఆయా సమయములలో సమర్థ ప్రాధికారి(కాంపిటెంట్ అధికారి) చే నిర్ణయించబడునట్లుగాను ఉండవలెను మరియు సదరు రుసుము అతికించదగిన న్యాయస్థాన స్టాంపు రుసుము, గిరాకీ ప్రతి (డిమాండ్ డ్రాఫ్ట్) చెల్లింపు ఆదేశ పత్రము (పే ఆర్డరు) లేక కార్యాలయం ఆదేశ పత్రము (పోస్టల్ ఆర్డరు)] రూపంలో చెల్లించవలెను.

(ii) పత్రముల లేదా ముద్రిత సమాచారములను తనిఖీ చేయుట కొరకు మొదటి గంటకు రుసుము లేదు మరియు ఆ తరువాత ప్రతి 15 నిమిషాలకు రూ.5/- రూపాయల రుసుమును అతికించదగిన న్యాయస్థాన స్టాంపు రుసుము, గిరాకీ ప్రతి (డిమాండ్ డ్రాఫ్ట్) చెల్లింపు ఆదేశ పత్రము (పే ఆర్డరు) లేక కార్యాలయం ఆదేశ పత్రము (పోస్టల్ ఆర్డరు) రూపంలో చెల్లించవలెను.

5. పత్రముల తనిఖీకి సంబంధించిన విధానము:-

పత్రముల లేదా ముద్రిత సమాచారమును తనిఖి నిమిత్తం, దరఖాస్తుదారు కార్యాలయ పనికి ఎట్టి ఆటంకము కలుగ చేయరాదు మరియు సిబ్బందితో సహకరించవలెను. సంబంధిత పౌర సమాచార అధికారి, పరిపాలనా సౌలభ్యం ప్రకారం తనిఖీ చేయు సమయాన్ని మరియు తేదీని నిర్ణయించే హక్కుని కలిగి ఉంటారు మరియు అతని/ఆమె యొక్క నిర్ణయం అంతిమమైనదిగా ఉంటుంది.

2) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రాజపత్రం నెం.4, తేది 07.09.2017 ప్రకారము, రూ॥25/- రూపాయలకు బదులుగా రూ॥10/- అని సవరణ చేయబడినది.

3) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రాజపత్రం నెం.165, తేది 06.07.2013 ప్రకారము,' న్యాయస్థాన రుసుము అంటించే స్టాంపుల' అనే పదాల తరువాత అదనంగా 'డిమాండ్ డ్రాఫ్ట్, పే ఆర్డర్ లేక పోస్టల్ ఆర్డరు' చేర్చడమైనది.

4) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రాజపత్రం నెం.4, తేది 07.09.2017 ప్రకారము, నియమము 4 లోని ఈ దిగువ నీయబడిన ఉపనియమములు (i), (ii) సవరణ చేయబడినది.

(i) పత్రములు లేదా ముద్రిత సమాచారములను తనిఖీ చేయుట మినహా, సమాచారమును అందించుటకు చెల్లించదగు రుసుము, సమాచార పుట ఒక్కంటికి (పూర్తి పరిమాణం) రూ॥5/- (అక్షరాలా ఐదు రూపాయలు మాత్రమే) గాను లేదా ఆయా సమయములలో సమర్థ ప్రాధికారిచే నిర్ణయించబడునట్లుగాను ఉండవలెను మరియు సదరు రుసుమును న్యాయస్థాన రుసుము అంటించే స్టాంపుల రూపంలో చెల్లించవలెను.

(ii) పత్రములు లేదా ముద్రిత సమాచారములను తనిఖీ చేయుట కొరకు రుసుము ఒక గంటకు లేదా ఒక గంటలో కొంత భాగానికి రూ.15/-లుగా ఉంటుంది మరియు దానిని న్యాయస్థాన రుసుము అంటించే స్టాంపుల రూపంలో చెల్లించవలెను

6. ధృవీకరించబడిన ప్రతుల రూపంలో అందించవలసిన సమాచారం:

ధరఖాస్తుదారు అభ్యర్థించిన సమాచారమును సంబంధిత రాష్ట్ర పౌర సమాచార అధికారి / రాష్ట్ర సహాయ పౌర సమాచార అధికారి ధృవీకరించిన నకళ్ళు / యాంత్రిక నకళ్ళు రూపంలో అందించవలెను. దరఖాస్తుదారు, సంబంధిత అధికారి లేదా విభాగముల నుండి అసలు పత్రములను తీసుకొనుటకు హక్కును కలిగి ఉండరు.

7. నిర్వహించవలసిన నమోదు పుస్తకము:-

రాష్ట్ర పౌరసమాచార అధికారి / రాష్ట్ర సహాయ పౌరసమాచార అధికారి అనుబంధం లోని నమూనా ప్రకారం నమోదు పుస్తకమును నిర్వహించాలి మరియు అందిన మరియు ప్రక్రియ చేయబడిన అభ్యర్థనల ప్రకారం నమోదు పుస్తకంలో అవసరమైన నమోదులను చేయవలెను.

8. అప్పీలు:

ఈ చట్టం లోని 19(1) విభాగం క్రింద అప్పీలు దాఖలు చేసుకొనుటకు అధికారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన రిజిస్ట్రారు జనరల్ వ్యవహరించెదరు.

అనుబంధము

(అపెండిక్స్)

| వరుస సంఖ్య | ధరఖాస్తు తేది | ధరఖాస్తుదారుని పేరు మరియు చిరునామా | అభ్యర్థన యొక్క ప్రయోజనము | చెల్లించిన రుసుము | సమాచారము అందించబడిన తేది | వ్యాఖ్య |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |

హైదరాబాదు,

24.10.2005

సంతకము

రిజిస్ట్రారు జనరల్